## **ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.**

పత్రికా ప్రకటన. తేదీ.26.01.2025.

**76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. గారు**

ది.26.01.2025వ తేదీన 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమీషనర్ వారి కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా **నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు** ఐ.పి.ఎస్. గారు విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం సమర్పించగా, పోలీస్ బ్యాండ్ వారు లయబద్ధంగా జాతీయ గీతాన్ని ఆలపించడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్.టి.ఆర్. జిల్లా నగర పోలీస్ కమీషనరేట్ నందు విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలను పోలీస్ కమీషనర్ గారు తెలియజేసి అనంతరం పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి మిఠాయిలు అందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ గారితోపాటు డి.సి.పి.లు శ్రీ కె.ఎం.మహేశ్వర రాజు ఐ.పి.ఎస్. గారు, శ్రీ తిరుమలేశ్వర రెడ్డి ఐ.పి.ఎస్.గారు, శ్రీ ఎ.బి.టి.ఎస్.ఉదయరాణి ఐ.పి.ఎస్.గారు, శ్రీ మనీషా ఐ.పి.ఎస్.గారు, శ్రీ కృష్ణ మూర్తి నాయుడు గారు, శ్రీ ఎస్.వి.డి.ప్రసాద్ గారు, ఎ.ఆర్.ఎ.డి.సి.పి. శ్రీ కె.శ్రీనివాసరావు గారు, ఏ.సి.పి.లు శ్రీ ఎస్. కిరణ్ కుమార్ గారు, శ్రీ వెంకటేశ్వర రావు గారు, శ్రీ కృష్ణం రాజు గారు, శ్రీ డి. ప్రసాద రావు గారు, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐ.లు, ఎస్.ఐ.లు, స్పెషల్ బ్రాంచ్, సి.సి.ఆర్.బి., పరిపాలనా విభాగం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

★★★